క్లుప్తంగా

పాలపర్తి రామ్‌చరణ్‌కు పరామర్శ


రామ్‌చరణ్‌ను పరామర్శిస్తున్న గుడాల గోపి

పోడూరు: మండలంలోని వేడంగి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు పాలపర్తి రాము కుమారుడు రామచరణ్(17) కొద్దిరోజులుగా బ్రెయిన్ ఫీవర్‌తో బాధపడుతున్నాడు. ప్రస్తుతం రామ్‌చరణ్ పాలకొల్లులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి శనివారం ఆసుపత్రికి వెళ్లి రామ్‌చరణ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, సొసైటీ మాజీ చైర్మన్ కలిదిండి గణపతిరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ కార్యదర్శి దేవ రాజేష్, నాయకులు జోగాడ ఉమా మహేశ్వరరావు, దిగమర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలి


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జడ్జి గంగరాజు

నరసాపురం: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు సూచించారు. పట్టణంలోని శ్రీసూర్యా కళాశాలలో ఫేర్‌వెల్ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి గంగరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ, ఎకడమిక్ అడ్వయిజర్ బి.రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ పి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు ప్రత్యేక డ్రైవ్


సిద్ధాంతంలో తడిచెత్త పొడి చెత్త సేకరిస్తున్న దృశ్యం

పెనుగొండ: జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు శనివారం పెనుగొండ మండలం పంచాయతీల పరిధిలో తడిచెత్త పొడి చెత్త సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ డ్రైవ్ నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా పంచాయతీల్లో కార్యదర్శులు, ఉన్నతాధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నక్కా శ్యామలాసోనీ, చింతపల్లి చంటి, గ్రామ కార్యదర్శి టి.రత్నాకరరావు పాల్గొన్నారు.

చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దాం

పాలకోడేరు: చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దుకుందామని వేండ్ర పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణమోహన్ అన్నారు. ఆయన శనివారం గ్రామంలో తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. వీధుల్లోనే చెత్తను సేకరించి రిక్షాల్లో డంపింగ్ యార్డ్‌కి తరలించారు. చెత్త ద్వారా వర్మి కంపోస్ట్ తయారుచేసి రైతులకు ఎరువుగా ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటామని కృష్ణమోహన్ తెలిపారు. ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి నాగేశ్వరి, సిబ్బంది ఉన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తే అధిక మార్కులు


సీసలి హైస్కూల్లో మాట్లాడుతున్న రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్బరాజు

కాళ్ల: పరీక్షల్లో ఒత్తిడిని అధిగమించి అధిక మార్కులు సాధించాలని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ కేవీ సుబ్బరాజు అన్నారు. కాళ్ల మండలం సీసలి హైస్కూల్లో జయలక్ష్మి సీ ఫుడ్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం ఏర్పాటు చేసిన మోటివేషన్ క్లాసులో ఆయన మాట్లాడారు. అనంతరం జయలక్ష్మి సీ ఫుడ్స్ ఎండీ మహినాథ్ ఆర్థిక సాయంతో పాఠశాలకు సుమారు రూ.50 వేలు విలువచేసే సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు ప్యాడ్లు, క్యాంపస్ బాక్సులను అందజేశారు. యూ ట్యూబ్ వారు తయారు చేసిన రూ.20 వేలు విలువ చేసే గైడులను గ్రామస్తులు నూకల భోగేంద్రబాబు ఆర్థిక సాయంతో పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్రెడ్డి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాగులో రసాయనాలతో చేటు

- విషతుల్యమవుతున్న పొలాలు
- ఆరోగ్యానికి పొంచి ఉన్న ముప్పు

నరసాపురం రూరల్: అధిక దిగుబడులపై ఆశతో మితిమీరిన రసాయన ఎరువుల వాడకం అనర్థాలకు కారణం అవుతుంది. ముఖ్యంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులను భారీగా వినియోగించడంతో పంటలు విషమెక్కుతున్నాయి. ప్రధానంగా తెగుళ్లను అంతమొందించేందుకు విచ్చలవిడిగా మోనోక్రొటోఫాస్, డైక్లోరోపాస్ లాంటి ప్రమాదకరమైన పురుగుల నివారణ మందులను పంటలపై అధిక మోతాదులో వినియోగిస్తున్నారు. దీంతో భూసారం తగ్గడమే కాకుండా దిగుబడులు నామమాత్రంగానే వస్తున్నాయి. రెండోసారి వేసిన పంటకు కనీస స్థాయిలో కూడా పెట్టుబడులు రావడం లేదు. రైతులు ఇలా చేయడం ద్వారా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించడానికి వ్యవసాయశాఖ అధికారులు చేపడుతున్న చర్యలు ఫలితాలను ఇవ్వడంలేదు.

నియోజకవర్గంలో సాగు ఇలా

నరసాపురం నియోజకవర్గంలో నరసాపురంలో 9,200 ఎకరాల్లోనూ, మొగల్తూరు మండలంలో 1,200 ఎకరాలోనూ వరి సాగు చేస్తునున్నారు. వాస్తవానికి భూసార పరీక్షల ఆధారంగా రైతులు తమ పొలాల్లో ఎలాంటి మూలకాలు లోపించాయో? తెలుసుకుని వాటికి సంబంధించిన ఎరువును మాత్రమే వేయాలి. దీనిపై గ్రామీణ ప్రాంత రైతులకు అవాహన లేకపోవడంతో అసలు తమ భూముల భూసార పరీక్షా పత్రాలు తీసుకోవడంగానీ, వాటి వివరాలు తెలుసుకోవడం గానీ చేయడం లేదు. ఒక వేళ వ్యవసాయాధికారులు చెప్పినప్పటికీ తమకు తోచిన విధంగా విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. దీంతో దిగుబడిమాట ఎలాఉన్నా పంట భూములు విషతుల్యమవుతున్నాయి. ఈ భూముల్లో పండించిన పంటలు కూడా విషపూరితమవుతున్నాయి. ఇలాంటి ఉత్పత్తులను తినడంవల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుంది. వీటివల్ల పొలం గట్లపై పెరిగే పచ్చగడ్డి కూడా విషతుల్యమై ఆ గడ్డని వీటిని ఆహారంగా తీసుకునే పశువులు కూడా అనారోగ్యానికి గురవుతున్నాయి. అధికారులు స్పందించి రసాయనిక ఎరువులు అధికంగా వినియోగించకుండా రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని పలువురు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.


దాళ్వా సాగులో రసాయనిక మందులు పిచికారీ చేస్తున్న దృశ్యం (ఫైల్)

అతిగా వాడొద్దు



అధిక మోతాదులో రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడడం మంచిది కాదు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా తగు సూచనల మేరకే ఎరువులు వాడాలి. విచక్షణారహితంగా వాడడం వల్ల ఆ పంటలు తిన్న వారి ఆరోగ్యం దెబ్బతింటుంది. పైగా భూసారం కూడా క్రమంగా తగ్గిపోతుంది. పచ్చిరొట్ట, ఇతర సేంద్రీయ ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించాలి. **ఎం.శ్యామ్యూల్ జాన్సన్ మండల వ్యవసాయశాఖాధికారి**

సేంద్రియ సాగే మేలు



ప్రస్తుత సమాజంలో సేంద్రియ ఎరువుల తయారీ, వినియోగానికి కొద్దిపాటి శ్రమచేస్తే చాలు. ఎరువులు, పురుగు మందులకు వెచ్చించే ఖర్చును బట్టి చూస్తే ఆరోగ్యమైన దిగుబడిని అతి స్వల్ప ఖర్చుతో దక్కించుకోవచ్చు. నేను కూరగాయల సాగుతో పాటు వ్యవసాయం పండించేందుకు కూడా సేంద్రియ ఎరువులను వాడుతున్నాను.

– బైనపాలెం పండు, రైతు. ఎల్బీచర్ల

పీఆర్‌సీకి నిధులు కేటాయించాలి

భీమవరం: రాష్ట్ర బడ్జెట్లో 12వ పీఆర్‌సీకి నిధులు కేటాయించి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని (ఐఆర్) ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.ప్రకాశం, బీవీ నారాయణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 28న ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పీఆర్‌సీ, డీఏ, సరెండర్ లీవ్స్, ఏపీ జీఎల్ఐ ఏరియర్స్‌కు నిధులు కేటాయించాలని కోరారు.

8న జాతీయ లోక్‌అదాలత్

భీమవరం: భీమవరంలో మార్చి 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల రాజీ అయ్యేలా మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసుపై కక్షిదారులకు అవగాహన కల్పించాలని 3వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి బి.లక్ష్మీనారాయణ అనానరు. శనివారం ఆయన న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. సుమారు 200 ఇన్సూరెన్స్ కేసులు ఉన్నాయన్నారు. సమావేశంలో న్యాయవాదులు నిమ్మల సత్యనారాయణ, పాకా రమేష్‌బాబు, ఎన్ సుధీర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి


అంగన్‌వాడీల శిక్షణలో పాల్గొన్న ఎంఈఓలు రవీంద్ర, సీతారామయ్య

ఆకివీడు : అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని ఎంఈఓలు ఎ.రవీంద్ర, సీతారామయ్యలు అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ స్కూల్‌లో నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల నాలుగో రోజు శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానంగా అంగన్‌వాడీ కేంద్రాలు రానున్న రోజుల్లో నడపనున్నారని తెలిపారు. చిన్నారుల్లో సృజనాత్మక శక్తి, భావోద్వేగాల్ని గుర్తించి తద్వారా వారికి విద్యా బోధన చేయాలని సూచించారు. అంగన్‌వాడీల్లో నైపుణ్యతకు శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తా ఉపాధ్యాయురాలుగా పనిచేయాలన్నారు.

మొగల్తూరు పోలీస్‌స్టేషన్ పరిశీలన

నరసాపురం రూరల్: శిక్షణలో ఉన్న ట్రైనీ డీఎస్పీ డాక్టర్ కె.మానస శనివారం మొగల్తూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి అక్కడ రిజిస్టర్ అవుతున్న కేసుల వివరాలు, తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగేమండలంలోని పరిస్థితులను, క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట రూరల్ సీఐ దుర్గా ప్రసాద్, ఎస్సై జి.వాసు తదితరులు ఉన్నారు.

పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు


ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

పెనుగొండ: మండలంలోని సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1997–98 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆర్వో ప్లాంటును అందించారు. ఈ ఆర్‌ఓ ప్లాంట్‌ను శనివారం పాఠశాలలో ప్రారంభించారు. 2024లో పాఠశాలలో నిర్వహించుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో తీసుకున్న నిర్ణయం మేరకు రూ. 2లక్షల విలువైన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించనట్లు పూర్వ విద్యార్థులు చెబుతున్నారు.

మహా శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన


పెనుమంట్ర: జుత్తిగలో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎల్వీ రమేష్‌బాబు


పెనుగొండ: ఆచంటలో మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఏఎస్పీ, డీఎస్పీలు

పెనుమంట్ర: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నత్తారామేశ్వరం గ్రామంలో శ్రీఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద, జుత్తిగ గ్రామంలో శ్రీఉమావాసుకి రవిసోమేశ్వర స్వామి ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ భీమారావు, దేవదాయ శాఖ ఉప కమిషనర్ డిఎల్వీ రమేష్‌బాబు ఆదేశించారు. ఆదివారం ఇరు శాఖలకు చెందిన అధికారులు ఈఆలయాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నత్తారామేశ్వరం స్నాన ఘట్టాల వద్ద గజ ఈతగాళ్లను నియమించాలని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే ఏర్పాటు పార్కింగ్ చేయాలని, ట్రాఫిక్ సమస్య, తొక్కిసలాట జరగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో నర్సాపురం డీఎస్పీ శ్రీవేద, దేవదాయశాఖ జిల్లా అధికారి కె సుబ్బారావు, పెనుమంట్ర ఎస్సై స్వామి, కార్యనిర్వహణ అధికారులు ఏళ్ల సూర్యనారాయణ, వేండ్ర సోమేశ్వరి పాల్గొన్నారు.


నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ

లక్ష్మణేశ్వరంలో..

నరసాపురం రూరల్: మండలంలోని ప్రసిద్ధి చెందిన దుర్గా లక్ష్మణేశ్వరస్వామి వారి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను నరసాపురం డీఎస్పీ శ్రీవేద శనివారం పరిశీలించారు. క్యూలైన్‌లు ఇతర సదుపాయాలు. ఆలయ ప్రాంగణం, రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేపట్టాల్సిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రామచంద్ర కుమార్‌కు పలు సూచనలు చేశారు.

ఆచంటలో..

పెనుగొండ: ప్రసిద్ధి చెందిన ఆచంట రామేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లును పోలీసు ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. ఆచంట శివరాత్రి ఉత్సవాలకు ప్రతి ఏటా వేలాది భక్తులు తరలి వస్తుంటారు. దీనికి తోడుగా కార్తీక పౌర్ణమికి వెలిగించిన అఖండ జ్యోతి శివరాత్రి వరకు వెలుగుతుండడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా రామేశ్వర స్వామిని దర్శించుకుని ఆవు నెయ్యి వడ్డిస్తుంటారు. ఈ సందర్భంగా క్యూలైన్లతో పాటు ఇతర ఏర్పాట్లను పోలీసు అధికారులు పరిశీలించారు.

ఏఐతో విప్లవాత్మక మార్పులు


స్వర్ణాంధ్ర కళాశాలలో డాక్టర్ సచిన్ శివావిని సన్మానిస్తున్న యాజమాన్య సభ్యులు

నరసాపురం రూరల్: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) రంగంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు రావడంతో పాటు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని జర్మనీకి చెందిన క్రేవావి టెక్నాలజీ వ్యవస్థాపకుడు డాక్టర్ సచిన్ శివావి అన్నారు. శనివారం సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలోజరిగిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఏఐ, అడ్వాన్స్‌డ్ మొబైల్ టెక్నాలజీ రంగాల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందుకు కావాల్సిన టెక్నాలజీ, నైపుణ్యం గురించి ఆధునిక టెక్నాలజీ ఏవిధంగా ఉపయోగించుకోవాలి తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహనకల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కె.త్రినాథ వెంకటేశ్వరా స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, పాలకవర్గ సభ్యులు పులపర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమంతా కలిసికట్టుగా ఉంటాం


పెద్దల సమక్షంలో కరచాలనం చేసుకుంటున్న యువకులు

నరసాపురం: పట్టణంలోని అరుంధతీపేటలో కొన్నిరోజుల క్రితం రాళ్లు, కర్రలతో రోడ్డుపై దాడులకు పూనుకున్న రెండు వర్గాల వారు కలిసి అంగీకారానికి వచ్చారు. ఇకపై కలిసిమెలిసి ఉంటామని ఎలాంటి గొడవలకు దిగమని ఒకరికొకరు కరచాలనాలు చేసుకున్నారు. అరుంధతీపేటలో మాదిగ, రెల్లి సామాజిక వర్గాలు రెండు వర్గాలుగా చీలిపోయి గొడవలకు దిగారు. దీంతో పోలీసులు ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమల్లో పెట్టడం, గొడవలకు పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేశారు. అయితే దళిత నాయకులు కలుగజేసుకుని రాజీ కుదర్చారు. శనివారం వార్డులో విలేకరుల సమావేశం నిర్వహించి పూర్వం నుంచి మాదిగ, రెల్లి సామాజిక వర్గాలవారంతా సోదర భావంతో ఉంటున్నామని చెప్పారు. ఘర్షణ ఘటన దురదృష్టకరమని, పోలీసులు కూడా పూర్తి సహనంతో వ్యవహరించారని చెప్పారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ సిర్రా కాంతమ్మ వైఎస్సార్ సీపీ నేతలు ముసూడి రత్నం, ఆబోతు అర్పన్‌కుమార్, యార్లగడ్డ రవి, దళితనేతలు బండారు హరి, ఆకుల రామకృష్ణ, పెదారి శంకర్, మెరిపే తిరుమలరావు, కడిమి ప్రవీణ్‌కుమార్, మెరిపే దుర్గారావు, నీలాపు ప్రసాద్, కొండేటి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కవిటంలో జాతర వెలుగులు


కవిటం వంతెనసెంటర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లు

కవిటం గ్రామంలో ఐదేళ్లకు ఒకసారి జరిగే మారెమ్మ, పోలేరమ్మ జాతరకు గ్రామస్తులు భారీస్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం జాతర జరుగనుంది. శనివారం అమ్మవార్లను ఇంటింటికీ తీసుకెళ్లి పొసుపులు సమర్పించారు. జాతర సందర్భంగా ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జాతరకు దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన బంధువులతో గ్రామంలో ఇంటింటా సందడి నెలకొంది.

– పోడూరు



ప్రధాన కూడళ్ల వద్ద విద్యుత్ దీపాలంకరణలు

వైభవంగా మావుళ్లమ్మ బోనాల ఉత్సవం


జుత్తిగలో బోనాలతో వెళ్తున్న మహిళలు

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగ గ్రామంలో పంట పొలాల్లో ఉన్న మావుళ్లమ్మ వారి 19వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని శనివారం అమ్మవారికి బోనాల ఉత్సవం నిర్వహించారు. గ్రామంలో బోనాలు ఎత్తుకున్న మహిళలు మావుళ్లమ్మ ఆలయానికి పాదయాత్రగా వెళ్లారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి, సామూహిక భజనలు నిర్వహించారు. ఆదివారం ఆలయ ఆవరణలో అఖండ అన్నసమారాధన, తీర్థ మహోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

జోన్ లెవెల్ ఆటల పోటీలు ప్రారంభం


పోటీలకు హాజరైన విద్యార్థులు

నరసాపురం: నరసాపురం జోన్ లెవెల్ గ్రిగ్ బాలికల ఆటల పోటీలు శనివారం స్థానిక మిషన్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 300 మంది పోటీలకు హాజరయ్యారు. నరసాపురం ఎంఈఓ డి.పుష్పరాజ్యం పోటీలు ప్రారంభించారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా ఉత్సాహం చూపించాలని అన్నారు. మొదటిరోజు కబడ్డీ, త్రోబాల్, కోకో విభాగాల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నియోజకవర్గ కో–ఆర్డినేటర్ అడపా రామకృష్ణ, మండల కో–ఆర్డినేటర్ జె.ప్రసాద్‌లు పోటీలను పర్యవేక్షించారు.

ఉత్సాహంగా కవలల దినోత్సవం


పెనుగొండలో ఓ పాఠశాలలో కవలల జంటలు

కవలల దినోత్సవం పెనుగొండ మండలంలో పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పెనుగొండలో ఓ పాఠశాలలో 8 కవల జంటలు, సిద్ధాంతంలోని ఓ పాఠశాలలో 5 కవల జంటలు ఉండడంతో వారికి శనివారం విద్యార్థుల కోలాహాలం మధ్య అభినందనలు తెలిపారు. కవలలు ఏవిధంగా జన్మిస్తారు.. వారికి వచ్చే ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు.

– పెనుగొండ